నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు


శనివారం 16, మార్చి 2024 పేజీలు: 04

# చిన్నారెడ్డి-మేఘారెడ్డి కలిసి ముందుకు సాగేనా?

- ఎమ్మెల్యేను కలుపుకొని పోతామని ప్రకటించిన చిన్నారెడ్డి..
- సమన్వయం కుదరడమే అసలు సమస్య అంటున్న కాంగ్రెస్ శ్రేణులు..
- మాజీ మంత్రితో వివరాల సేకరణపై భిన్నాభిప్రాయాలు..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస్ యాదవ్ జగత్‌పల్లి:


**వనపర్తి నియోజకవర్గంలో** ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు కలిసి సాగుతారా అన్న చర్చ మొదలైంది. మొన్నటి శాసన సభ ఎన్నికలలో చిన్నారెడ్డికి కేటాయించిన టికెట్‌ను రెండో జాబితాలో అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మేఘారెడ్డికి కేటాయించారు. అప్పటి నుంచి వనపర్తి కాంగ్రెస్ లో చిన్నారెడ్డి, మేఘా రెడ్డి వర్గాలుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మిగతా 2లో..



# అపరిశుభ్రంగా జ్యోతినాయక్ తండా..

## చెత్తా, చెదారం, దోమలు, ఈగలతో తండావాసుల ఇబ్బందులు పట్టించుకోని ప్రత్యేకాధికారి.. తీవ్ర మంచినీటి ఎద్దడి..

## అధికారుల పర్యవేక్షణ లోపమా?



అచ్చంపేట ప్రతినిధి (ఆర్ భరత్), ఫోకస్‌న్యూస్-మార్చ్ 15:

**స్పెషల్ అధికారుల పర్యవేక్షణలో** జ్యోతి నాయక్ తండ అపరిశుభ్రంగా మారిందని తండావాసులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండల కేంద్రంలోని జ్యోత్య నాయక్ తండ గ్రామపంచాయతీలో ఎక్కడికక్కడ అపరిశుభ్రత లోపించడం వల్ల కంటిమీద కునుకు లేకుండా పోతుందని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు దోమలు అధికంగా కావడంపై కంటిమీద కులుకు లేకుండా పోతుందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులతో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి పని చేయించకపోవడంతో పాటు వారిని వెనకేసుకోరావడం జరుగుతుందనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలతో పాటు రోడ్లన్నీ చెత్తాచెదారాలతో పేరుకుపోవడం జరిగినది. అదేవిధంగా గత వారం రోజుల నుంచి తీవ్ర నీటి ఎద్దడితో అనేక

మిగతా 2లో..



# మారుమూల గ్రామంలో జన్మించిన అనిల్ కుమార్ జేఈఈలో ప్రతిభ

- విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2లో..





# అపరిశుభ్రంగా జ్యోతి నాయక్ తండా..



(మొదటిపేజీ తరువాయి..)

అవస్థలు పడుతున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న వలన నీటి కొరత ఏర్పడడం తో తండావాసులు చుట్టు పక్కల పంట పొలాలకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. అదేవిధంగా మిషన్ భగీరథ పైపులైను ఉన్నప్పటికీ ప్రధాన రహదారిపై ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర పైప్లై ప్రధాన గేటు వాల్ దగ్గర వాటర్ లీక్ కావడం కట్ల పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై స్పెషల్ అధికారిని నేటి ఫోకస్ న్యూస్ శుక్రవారం వివరణ కోరగా.. సమస్య తీర్చేందుకు రేపు మాకు చేపిస్తా నంటూ స్పెషల్ అధికారి నర్సింలు మాట దాటా వేస్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామానికి సరైన బడ్జెట్ లేక పనులు చేయలేకపోతున్నామని అదేవిధంగా నాకు చెక్ పవర్ లేనందున పనుల్లో జాతకం జరుగుతుందని ఆయన తెలిపారు. మారుమూల గ్రామంలో ఉన్న జ్యోతి నాయక్ తండ ప్రజల సమస్యలను జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.





# మారుమూల గ్రామంలో జన్మించిన అనిల్ కుమార్ జేఈఈలో ప్రతిభ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) –చారకొండ వెంకటేష్ మార్చి 15:**

మారుమూల గ్రామంలో జన్మించి తల్లిదండ్రుల ఆశయాల మేరకు తెలంగాణ గురుకుల కళాశాల బిజినపల్లి గ్రామంలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు లో ప్రతిభ కనబరిచాడు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఎలకొండ రేణుక, గాలయ్యలకు ముగ్గురు సంతానం ఒక ఆడపిల్ల,ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. రెండో కుమారుడైన అనిల్ కుమార్ బిజినపల్లి గ్రామంలో రెసిడెన్షియల్ గురుకుల కళాశాల లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యనభ్యసిస్తున్నాడు. అనిల్ కుమార్ అయినా తన తండ్రి కరోనా సమయంలో మృతి చెందడం జరిగింది. గత రెండు నెలల క్రితం గురుకులంలో చదువుతున్న అనిల్ కుమార్ జాతీయ స్థాయిలో జేఈఈ పోటీ పరీక్షల్లో 70. 54, ర్యాంకు సాధించి ఔరా అనే విధంగా ప్రతిభ కనబరిచిన అనిల్ కుమార్ ను శుక్రవారం ఉదయం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆయన సతీమణి జెడ్పిటిసి డాక్టర్ అనురాధ సన్మానించారు. కడుపు పేదరికంలో గిరిజన బిడ్డకు జన్మించిన అనిల్ కుమార్ జాతీయస్థాయిలో జేఈఈ పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజలు, పలువురు అభినందిస్తున్నారు.








# చిన్నారెడ్డి.. మేఘారెడ్డి కలిసి ముందుకు సాగేనా?

(మొదటిపేజీ తరువాయి..)

విడిపోయారు. చిన్నారెడ్డి వర్గీయులు చాలా వరకు ఎమ్మెల్యేకు దూరంగానే ఉంటూ వస్తున్నారు. దీంతో రోజురోజుకు రెండు వర్గాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చేపట్టే అభివృద్ధిపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మెగారెడ్డిని కలుపుకొని పోతానని ఆయన ఆలోచనలను తన ఆలోచనలను సమన్వయం చేసుకొని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. దీంతో రాజకీయ విశ్లేషకులు, మేధావులు, విద్యావంతులు జోడెద్దు, కాడెద్దుల్లా ఇద్దరు కలిసి పని చేస్తే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి మించి అభివృద్ధి పనులు చేయవచ్చని మాట్లాడుకుంటున్నారు. ఇద్దరి కలయికతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఐక్యత రావడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం పరిధిలో జోరు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వనపర్తి లో గతంలో ఒక పార్టీకి చెందిన ఎమ్మెల్యే గెలిస్తే రాష్ట్రంలో మరో అధికార పార్టీ అధికారంలో ఉండేది. ఈ సాంప్రదాయం 2014 ఎన్నికల వరకు కొనసాగింది. 2014లో నిరంజన్ రెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తూ చిన్నారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగారు. ఈ దశలో ఒకరిపై ఒకరు పై చేయి సాధించేందుకు ఆరోపణలకు వెనుకాడ లేదు. అలాంటిది ఉమ్మడి జిల్లా చరిత్రలో ఒకే పార్టీకి చెందిన ఒక నేత క్యాబినెట్ హోదాలో మరో నేత ఎమ్మెల్యేగా కొనసాగే అరుదైన అవకాశం ఏర్పడింది. ఈ ఇద్దరికీ దక్కిన అవకాశాలతో అభివృద్ధిని అదిరిపోయేలా చేయాలని ప్రజలు ఎమ్మెల్యేను కలుపుకు పోతామని చిన్నారెడ్డి చేసిన ప్రకటనతో చర్చించుకుంటున్నారు.



## మాజీ మంత్రితో మాట్లాడడంపై భిన్నాభిప్రాయాలు..

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన పనులు, మంజూరైన నిధుల గురించి వివరాలు తీసుకున్నానని చిన్నారెడ్డి ప్రకటించడం పట్ల రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు అసంపూర్తి పనుల వివరాలు, మంజూరైన పనుల వివరాలు అధికారుల వద్ద ఉంటాయి కదా.. వారితో తీసుకోవచ్చు కదా అంటూ మాజీ మంత్రితో మాట్లాడడం వెనుక రాజకీయ వ్యూహం ఉందంటున్నారు. ఇంకొందరు ప్రజా ప్రతినిధుల ప్రణాళికలు, వారు చేసిన కృషి పాలకులకు తెలిసినంతగా అధికారులకు తెలియవని రాజకీయ కోణం ఉంటే వివరాలు అడిగినట్లు బహిరంగంగా ఎందుకు చెబుతారని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు రాజకీయ వ్యూహం లేకుంటే మాజీ మంత్రితో వివరాలు తీసుకున్న చిన్నారెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కూడా విషయం చెప్పి ప్రెస్ మీట్ కు ఆహ్వానించి ఉంటే బాగుండేదనే వాదన వినిపిస్తున్నారు. ఏది ఏమైనా రాజకీయ వ్యూహాలు, ఎత్తులు, పై ఎత్తులు ఎలా ఉన్నా అభివృద్ధి విషయంలో ఇరువురు కలిసికట్టుగా ముందుకు సాగితే బాగుంటుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇదే క్రమంలో కొంతమంది చిన్నారెడ్డి వర్గీయులు పలు ప్రజా సమస్యలు ఉన్న ప్రాంతాలను పరిశీలించి ఎమ్మెల్యే పేరు ప్రస్తావించకుండా చిన్నారెడ్డి ద్వారా కలెక్టర్ తో మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొంటుండడం పట్ల మేఘా రెడ్డి వర్గీయులే కాక కొందరు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. నిన్న గాక మొన్న పార్టీలో చేరి చిన్నారెడ్డికి ఏ పదవి రాకుంటే తమ రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందోనని ఆందోళన చెందిన వారే ఇప్పుడు పదవి రాగానే చిన్నారెడ్డి పంచన చేరి సీనియర్లను విస్మరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పుకుంటుండడంతో చిన్నారెడ్డి వర్గంలోని కొందరు సీనియర్లు సదరు నాయకుడిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన హక్కుల గర్జన కరపత్రం విడుదల



**గిరిజన హక్కుల గర్జన పేరుతో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**కరపత్రం విడుదల చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు మూడ్ .ధర్మానాయక్**

**గిరిజన యూనివర్సిటీలో 80% గిరిజనుల రిజర్వేషన్ ఇవ్వాలి**

**గిరిజన తెగలు మాట్లాడే భాషకు లిపి కనుగొనాలి**

**దేశంలో గిరిజన జనాభాకు నిష్పత్తి ప్రకారం 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి**

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 15:** అచ్చంపేట: ఈనెల 20వ తేదీన తాను నాయక్ వర్ధంతి రోజున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న గిరిజనుల హక్కుల గర్జన సదస్సు కరపత్రమును సిఐటియు కార్యాలయం ముందు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2024 పార్లమెంట్ ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్నాయని అధికారంలోకి రావడం కొరకు అధికార బిజెపి ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని దేశవ్యాప్తంగా గిరిజనుల ఓట్లను ఆకర్షించేందుకు మోసపూరిత వాగ్దానాలు చేసేందుకు ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేసుకుంటున్నాయని ఇటువంటి నేపథ్యంలో గిరిజనుల సమస్యల హక్కులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని రాజకీయ పార్టీల అజెండాలో గిరిజన డిమాండ్లపై డిక్లరేషన్ ప్రకటించడం కొరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన హక్కులకై గర్జన పేరుతో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని వారు అన్నారు. గిరిజన తెగలు చేసిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు ఫలితంగా స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితో గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు చట్టాలు కల్పించబడ్డాయని అనేక రాష్ట్రాల్లో 5, 6 షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించి అందులో గిరిజనులకు స్వయం నిర్ణయాధికారాలు అడవులు అటవీ భూములు, అటవీ సంపదపై హక్కులు ఉన్న 1/70 చట్టం , పేసా చట్టం ,అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006, ఆర్టికల్ 371 ఏ నుండి హెచ్ వరకు ఈశాన్య రాష్ట్రాల గిరిజన హక్కులు ఆర్టికల్ 275(1)విద్యా, ఉద్యోగాల్లో 100% స్థానిక గిరిజనులకే రిజర్వేషన్ కల్పించే జీవో నెంబర్ 3 అనేకం అమలులో ఉన్నాయని ఒకే దేశం ఒకే చట్టం పేరుతో బిజెపి ప్రభుత్వం గిరిజనులకు కల్పించబడ్డ ప్రత్యేక హక్కులన్నింటినీ తొలగించుకునేందుకు సిద్ధపడుతుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు.ఈ సదస్సుకు ఆదివాసి గిరిజన సంఘాల ప్రజా ప్రతినిధులు మేధావులు పాల్గొంటారని వారు తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలమయ్యిందని గిరిజనులు అభివృద్ధి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని కేంద్ర బడ్జెట్లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించి ఖర్చు చేయాల్సిన నిధులను లక్షల కోట్లు దారి మళ్లించిందని దేశంలో ఏడు శాతంగా ఉన్న గిరిజనులకు రిజర్వేషన్లు 12 శాతానికి పెంచకుండా నిర్లక్ష్యం చేసిందని, అగ్రవర్ణ పేదల పేరుతో 10 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం వేలాది గిరిజన యువతకు ఉపాధి కల్పించే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయలేమని చేతులెత్తేసిందని అన్నారు గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏర్పాటు చేయాల్సిన గిరిజన యూనివర్సిటీని కేవలం ఏడు శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేస్తూ గిరిజనులకు అన్యాయం చేసిందని అన్నారు. యూరెనియమం తవ్వకాల తో నల్లమల్ల అడవులను ధ్వంసం చేసేందుకు సిద్ధపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేశా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ నాయకులు శ్రీను, %ఎ%.రాజేష్, బి పవన్ కే ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు సలహా సూచనలు ఇచ్చిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం రాములు





**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 15** అమరవాద్ మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏం రాములు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు పాటించవలసిన నియమ నిబంధనలతో పాటు వారు ముందు భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలో కొన్ని ఉదాహరణలు వివరిస్తూ వారి భవిష్యత్తును ఇక్కడినుండే నిర్ణయించుకోవాల్సిందిగా ఉంటుందని అదేవిధంగా ముందు భవిష్యత్తులో మనము ఏ దారిలో ఎల్లాలో అనేది పదో తరగతి రాసే పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే మన భవిష్యత్తు నిర్ణయాలు ఉంటాయని దానిని దృష్టిలో పెట్టుకొని మంచి మార్కులు వచ్చే విధంగా పరీక్షలు రాయాలని తెలియజేస్తూ అదే విధంగా వారికి పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని కూడా పంపిణీ చేయడం జరిగింది.

# మంత్రి దామోదర్ సహకారంతో అక్సన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి నిరూపిస్తాం


**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి మహేష్ గౌడ్ సవాల్**




**ఫోకస్ న్యూస్ మార్చ్ 14 సంగారెడ్డి జిల్లా : మండలం రైకోడ్ . మధుకర్ రెడ్డి** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం అక్సాన్పల్లి గ్రామానికి అరవై లక్షల నిధులు కేటాయించిన వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ధన్యవాదములు తెలిపిన అక్సన్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మహేష్ గౌడ్ అలాగే వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పథంలో మంత్రిగారి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం అని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఎల్లవేళలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి మహేష్ గౌడ్ తెలిప్యారు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం మోడల్ స్కూల్ లో వేయడం జరిగింది అలాగే 36 లక్షలతో మోడల్ స్కూల్ అభివృద్ధికి కేటాయించడం అంగన్వాడీ భవనం కూ 20 లక్షలు బడ్జెట్ అడుగగానే కేటాయించిన మంత్రి దామోదర్ గారికి గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మరియు మహేష్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది యొక్క కార్యక్రమంలో మోడల్ స్కూల్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# నైతిక విలువలను కోల్పోతున్న రాజకీయ నాయకులు

**రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సంభు వెంకటరమణ**



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ మార్చ్ 15:** రోజురోజుకు రాజకీయ పార్టీ నాయకులు నైతిక విలువలను పూర్తిగా కోల్పోతున్నారని రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్ అసోసియేషన్ కార్యదర్శి సంభు వెంకటరమణ అన్నారు. ఆయన శుక్రవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... గతంలో రాజకీయ పార్టీ నాయకులు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారన్నారు. పార్టీ కోసం కట్టుబడి తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే వారిని ప్రస్తుత పరిస్థితులు రాజకీయ పార్టీలు పదవులు ఇస్తేనే ఉండే పరిస్థితి దాపరించిందన్నారు. తమ స్వలాభాల కోసం గోడ దూకుడు రాజకీయాలు చేస్తూ కూటకు రంగులు మారుస్తూ కండువాలు మార్చడం జరుగుతుందన్నారు. రోజు రోజు రాజకీయ పార్టీ నాయకులను చేపడుతున్నారని ఆయన అన్నారు. కొత్త సీసాలో పాత సారలాగా మళ్లీ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఈచరించుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రీజనల్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబ్బలి బుచ్చయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ రహీం, మన్ననూరు వార్డు సభ్యుడు పెర్మల బాలస్వామిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర జాతరలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ చైతన్య



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 15 :** నాగర్ కర్నూలు జిల్లా పాదర మండలం జ్యోతి నాయక్ తండ గ్రామంలోని రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి జాతరలో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఆరోగ్యపరమైన ఏమైనా సమస్యలు ఉంటే వారు ఏ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా అక్కడ వచ్చిన భక్తులు ఉచిత వైద్య శిబిరంలో చూయించుకోగా వారికి కావలసిన సూచనలు మరియు మరియు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా వేసవికాలంలో ప్రజలకు వైద్యం మరియు ఆరోగ్యాల పైన కావలసిన సలహాలు సూచనలు ఇస్తూ వారి ఎండలో తిరగకుండా వారు పాటించవలసిన నియమ నిబంధనలు కూడా తెలియజేయడం జరిగినది

# బహుజన రాజ్య స్థాపనలో భాగంగా జై భీమ్ దీక్షలు

**జై భీమ్ దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు దళిత సంఘాల రాష్ట్ర నేత వంకేశ్వరం నిరంజన్**



**(నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చి 15) :** శుక్రవారం స్థానిక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో రాష్ట్ర దళిత నాయకులు జై భీమ్ దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ ఆధ్వర్యంలో జై భీమ్ దీక్షలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా 50 మంది దీక్ష వేసుకున్నారు ఈ సందర్భంగా వంకేశ్వరం నిరంజన్ మాట్లాడుతూ మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు దళిత బహుజన నాయకులు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల పవిత్ర మాసంగా భావించి ప్రతి సంవత్సరం 50 మందితో దీక్షలు వేసి మహనీయుల ఆశయాలని పాటిస్తూ ప్రజలలోకి తీసుకెళ్లడానికి ఈ దీక్షలు వేసినామని ఈ సందర్భంగా వారు తెలిపారు బహుజన రాజ్యం జై భీమ్ దీక్ష ద్వారా సాధ్యమైతుందని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరపాద బంగారయ్య కొత్త పరశురాములు వి శివ కొత్త గంగాధర్ వంకేశ్వరం శ్రీనివాసులు వై నిరంజన్ మిస్తే భాస్కర్ వెంకటస్వామి కావలి కృష్ణయ్య పల్లె బంగారయ్య కృష్ణ 50 మంది సభ్యులు పాల్గొన్నారు

# బీఎస్పీ, బీఆర్ఎస్ కూటమి విజయం ఖాయం: డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

### ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనువుతా



( నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చ్ 15) : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి విజయం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్ లోని సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ 90 వ జయంతి సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని విమర్శించారు. మోదీ పాలనలో దేశంలోని సంపద అంతా కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారాని విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దోపిడీ పార్టీలని ఆరోపించారు. కేంద్రంలో బడే భాయ్ మోదీ అయితే రాష్ట్రంలో చోటే భాయ్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనారిటీలకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందిస్తున్నాయని విమర్శించారు. పేద వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతితో కేసీఆర్ చేతులు కలిపారని తెలిపారు. బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి రాజ్యాంగాన్ని రక్షించే లౌకిక కూటమిగా అభివర్ణించారు. బీఎస్పీ కుమారి మాయావతి ఆశీర్వాదంతో బీఆర్ఎస్, బీఎస్పీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బరిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించి సమస్యల పరిష్కరానికి కృషిచేస్తామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు బీఎస్పీకి ఓటేసి ఆశీర్వదించి,భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని కోరారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి భవనాన్ని వెంటనే ప్రారంభోత్సవం చేయాలి

### – మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు



మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 15 : మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని వెంటనే ప్రారంభోత్సవం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు 35 వార్డ్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, వేములపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయా, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం పూర్తయి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ కూడా గత ప్రభుత్వం ప్రారంభోత్సవం చేయకపోవడం దురదృష్టకరం పట్టణంలోని యువతకు ప్రజలకు దళిత నాయకులకు అందరికీ ఉపయోగపడే భవనాన్ని వెంటనే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవ తీసుకొని మంత్రి దృష్టికి తీసుకెళ్లి భవనాన్ని ప్రారంభోత్సవం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

### కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో తనకు రెండు కోట్ల 80 లక్షలు ఇచ్చినట్లు కొందరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు పత్రికల్లో ప్రచురించడం తనను మానసిక క్షోభకు గురిచేసిందని తప్పుడు ఆరోపణలు మానుకోకుంటే పరువు నష్టం దావా వేస్తానని కాంట్రాక్టర్ మోడాల తిరుపతయ్య సాగర్ హెచ్చరించారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నంబావి మండలంలో 2022 సంవత్సరంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించేందుకు తనకు అనుమతి లభించిందని తెలిపారు. 20 ఇండ్ల నిర్మాణానికి ఒక కోటి 80 లక్షల వ్యయంతో టెండర్ వచ్చిందని ఇప్పటికీ 75 లక్షలు ఖర్చు చేసి ఇండ్లు నిర్మిస్తే తనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి జరగలేదన్నారు. కొందరు వ్యక్తులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తన పరువుకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తనపై తప్పుడు ఆరోపణలు మానుకోకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో సాగర సంగం రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్బి ఆంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్ జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సాగర్ మర్రికుంట చంద్రాయుడు సాగర్ పెబ్బేరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

### చీఫ్ ఎలక్షన్ అధికారి ఉత్తరయ్య.



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) : న్యాయవాదుల సంఘం ఎన్నికకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చీఫ్ ఎలక్షన్ అధికారి ఉత్తరయ్య తెలిపారు. ఈనెల 28న నిర్వహించే ఎన్నికలకు 18 నుంచి 20 వరకు నామినేషన్లు దాఖలు చేయాలని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. 21న స్క్రూటినీ ని 22న విత్ డ్రా ఉంటుందని అదే రోజు పోటీలో నిలిచే వ్యక్తుల పేర్లు నోటీస్ బోర్డుపై ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. 28న ఉదయం 10:00 నుండి 2 గంటల వరకు ఎన్నిక నిర్వహించి అదే రోజు కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి విజేతలను ప్రకటిస్తామని తెలిపారు. ఏప్రిల్ 1న నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టడంతో పాటు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన తెలిపారు.

# కాన్హా శాంతి వనంలో ప్రపంచ ఆధ్యాత్మిక సదస్సు




సదస్సుకు బయలుదేరిన రెడ్ క్రాస్ వాలంటీర్లు

జెండా ఊపి బస్సును సాగనంపిన కృష్ణ సాగర్

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) : కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గ్లోబల్ స్పిరిచువాలిటీ అంతర్జాతీయ ఆధ్యాత్మిక మహోత్సవ సమ్మేళనానికి వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ వాలంటీర్లు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని కాన్హా శాంతి వనంలో మార్చి 14 నుంచి 17 వరకు జరుగుతున్న అంతర్జాతీయ ఆధ్యాత్మిక సదస్సుకు వనపర్తి నుంచి రెడ్ క్రాస్ వాలంటీర్లు వెళ్లే బస్సు కు కృష్ణ సాగర్ జండా ఊపి బస్సును సాగనంపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు కు 300 దేశాల నుంచి గురువులు, ప్రముఖులు రానున్నారని తెలిపారు. ఇంతటి మహా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , గవర్నర్ తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్, వనపర్తి జిల్లా కలెక్టర్ లకు రెడ్ క్రాస్ శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కలాం పాష ఎంసి మెంబర్ అభిషేక్ గోనూరు యాదగిరి శ్యామ్ సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు గోపాల్ దేవేందర్ సాయి నరసింహ నిస్వార్థ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్



పెద్దమందడి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): విద్యార్థులంతా భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం. నగేశ్ సూచించారు. శుక్రవారం పెద్దమందడి మండలం మోజర్లలో 63, 64 పోలింగ్ స్టేషన్ల సందర్శన అనంతరం జడ్పీ పాఠశాలకు ఆకస్మికంగా వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ అదనపు కలెక్టర్ విద్యార్థిగా మారి తరగతి గదిలో కూర్చుని పాఠాలను విన్నారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించి వారిలో ఒకరికి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు. గొప్పగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.